క్లుప్తంగా

ఆకట్టుకున్న కుస్తీ పోటీలు



తలపడుతున్న మల్లయోధులు

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని మక్తలక్ష్మాపూర్‌లో శ్రీమానిక్ ప్రభు ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం ఆలయ ఆవరణలో నిర్వహించిన కుస్తీ పోటీల్లో వివిధ ప్రాంతాలకు చెందిన మల్లయోధులు పాల్గొన్నారు. కుస్తీ పోటీలను తిలకించేందుకు ఆయా గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనంతరం ఈ పోటీలో గెలుపొందిన వారికి ఆలయ కమిటీ సభ్యులు బహుమతులను అందజేశారు.

ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కరువు



పని చేస్తున్న కూలీలు

నిజాంపేట(మెదక్): మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. కానీ కనీస సౌకర్యాలు లేక ఎండల్లో ఉపాధి కూలీలు పనులు చేస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలోని ఘడీం చెరువులో కొనసాగుతున్న ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉపాధి కూలీలు పని చేసే ప్రదేశాల్లో టెంట్, తాగు నీరుతో పాటు ఇతర సౌకర్యాలు లేక ఉపాధి కూలీలు ఎండల తీవ్రతకు తట్టుకోలేక తీవ్ర అవస్థలు పడుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఉపాధి కూలీల ఆరోపిస్తున్నారు. ఎండ దెబ్బ తగలకుండా ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందించడం లేదన్నారు. సంబంధిత అధికారులు చొరవతో ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఉపాధి కూలీలు వేడుకుంటున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని జంగరాయి గ్రామానికి చెందిన నలుగురికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సర్పంచ్ జ్యోతి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు పంపిణీ చేశారు. శనివారం మండలంలోని జంగరాయి గ్రామానికి చెందిన కుమ్మరి సత్తమ్మ, చాకలి నాగమణి, కర్రోల్ల లావణ్య, పడాల ప్రసాద్‌లకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మీపతి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జంగరాయి తండా సర్పంచ్ రమేష్, మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్దమ్మగుడి నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న మల్లేశ్

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్లకల్‌లో పెద్దమ్మగుడి దేవాలయ నిర్మాణానికి దాతలు విరాళం చేశారు. శనివారం కాళ్లకల్ గ్రామానికి చెందిన కోత్తూరి చిన్న మల్లేశ్ రూ. 1,11116 నగదును దేవాలయ నిర్మాణానికి ముదిరాజ్ సంఘం సభ్యులకు అందజేశారు. నత్తి బాల్‌రాజ్ సైతం ఒక లక్ష రూపాయలను అందజేశారు. ముదిరాజ్ అధ్యక్షుడు మల్లేశ్, నాయకులు నరేశ్, శ్రీశైలం, నాగరాజు, సత్యనారాయణ తదితరులున్నారు.

రాయిలాపూర్‌లో..

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని రాయిలాపూర్ ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన నల్లపోచమ్మదేవి ఆలయ అభివృద్ధికి టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి రూ. 15విరాళం అందజేశారు. శనివారం ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు రఘు, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, పోచయ్య, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 15 నుంచి సీఎం కప్ క్రీడలు

కౌడిపల్లి(నర్సాపూర్): ఈనెల 15 నుంచి 17 వరకు కౌడిపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్ 2023 క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. కబడీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నారు. 15 నుంచి 36 సంవత్సరాల లోపు ఉన్న ప్రతీ ఒక్కరు అర్హులన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొనే ఉత్సాహవంతులు ఎంపీడీఓ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాస్ చెప్పారు.

చెరువు మట్టితో భూసారం పెంపు

ఉపాధిహామీ పథకంలో చెరువుల్లో పూడిక తీస్తున్న కూలీలు



రవికుమార్, తునికి కేవీకే శాస్త్రవేత్త, కౌడిపల్లి

కౌడిపల్లి(నర్సాపూర్): చెరువు మట్టితో భూసారం పెరుగుతుంది. వరద నీటి ద్వారా నేలపైన ఉన్న సారవంతమైన మట్టి కొట్టుకొచ్చిన చెరువు కుంటల్లో పూడికగా పేరుకుపోతోంది. పూడిక మట్టిని పంట పొలాలకు తరలించడం వల్ల భూసారం పెంచుకోవచ్చు. పంట దిగుబడి కావాల్సిన నత్రజని, భాస్వరం, పొటాషియంతో పాటు సూక్ష్మధాతువుల వంటి పోషకాలు సమకూరుతాయి. ఇటు భూగర్భ జలాలు పెరగడం, నేలకు పోషకాలు అందించడం ఒక పనితో రెండు ప్రయోజనాలు చేకూరుతాయి. వేసవిలో చెరువు కుంటల్లో నీటి మట్టి తగ్గడంతో సారవంతమైన మట్టిని పంటపొలాలకు తరలించేందుకు మంచి అవకాశమని కౌడిపల్లి మండలం తునికి కేవీకే సీనియర్ సైంటిస్ట్ రవికుమార్ తెలిపారు. ఆయన తెలిపిన మరిన్ని వివరాలు..



ధర్మాసాగర్‌లో పంట పొలాల్లో వేసిన చెరువు మట్టి

ప్రయోజనాలివి..

- చెరువు పూడిక మట్టిలో సేంద్రియ కర్బనం, నత్రజని, భాస్వరం, పొటాష్, జింక్, బోరాన్, కాల్షియం, మెగ్నీషియం ఎక్కువగా ఉంటాయి.
- చెరువుమట్టిలో ఉండే పోషకాలతో భూమిసారం పెరుగుతుంది.
- మట్టితో పంటలకు ఉపయోగపడే సహజ సూక్ష్మ జీవులు పెరిగి చీడపీడలు తగ్గే అవకాశం ఉంటుంది.
- చెరువుల పూడిక మట్టి వేసిన భూముల్లో రసాయన ఎరువులు వాడాల్సిన అవసరం ఉండదు.
- చెరువు మట్టితో భూమిలో తేమ శాతం పెరిగి నీటి అవసరం కూడా తగ్గుతుంది.
- సూక్ష్మ పోషకాల అవసరముండదు.
- మట్టిలో సేంద్రియ కర్బనం అధికంగా ఉండడం వల్ల మినరలైజేషన్ ఎక్కువగా జరిగి మొక్కల పెరుగుదలకు బాటలు పడతాయి.
- కిరణజన్య సంయోజన క్రియ ద్వారా అధిక కర్బనాన్ని నిల్వ చేసుకోవచ్చు.
- చెరువు మట్టి పోసుకోవడం వల్ల రైతులు సాగు చేసే వరి, పత్తి ఇతర పంటల్లో ఖర్చు తగ్గుతుంది. దిగుబడి పెరుగుతుంది.
- ఎర్ర నేలల్లో ఎకరానికి 55 ట్రాక్టర్లు, అదే నల్లా రేగడి, ఇతర నేలల్లో ఎకరానికి 45 ట్రాక్టర్లు మట్టి పోసుకుంటే నీటి సామర్థ్యం పెరుగుతుంది.
- భూసార పరీక్షలు చేసి వాడుకుంటే ఇంకా మంచిది.

మట్టిని పొలాల్లో వేసుకోవడం ఇలా..

- పూడిక మట్టిని పోసుకునే రైతులు ముందుగా భూమిని లోతుగా దున్నాలి.
- చెరువు మట్టిని పొలంలో సమానంగా చల్లాలి. వర్షం కురిస్తే పోసుకున్న మట్టి కొట్టుకుపోకుండా పంట పొలం చుట్టూ గట్లు ఏర్పాటు చేసుకోవాలి.
- వర్షాలకు చెరువు మట్టి పొలంలో కలిసిపోతుంది. వీలైతే చెరువు మట్టి పోసుకున్న తర్వాత మరోసారి కలియదున్నితే నేల గుల్లబారుతుంది.
- చెరువు మట్టిలో తేమశాతం నిలుపుకునే శక్తి ఎక్కువగా ఉంటుంది.

రసాయన ఎరువులకు విరుగుడు..

- రైతులు సేంద్రియ వ్యవసాయంపై మొగ్గు చూపాలి.
- రసాయన ఎరువుల వాడకంలో పర్యావరణం కలుషితం కావడమే కాకుండా అనారోగ్య సమస్యలు ఏర్పడతాయి.
- రైతుల మీద ఆర్థికభారం పడుతుంది.
- చెరువు మట్టి పోసుకుంటే రసాయన ఎరువుల వినియోగం తగ్గడంతోపాటు పెట్టుబడి ఖర్చులు కూడా తగ్గుతాయి.

హనుమాన్ జయంతికి ఆలయాలు ముస్తాబు



పూజలు చేస్తున్న భక్తులు

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని పలు గ్రామాల్లో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం నిర్వహించే జయంతి ఉత్సవాలకు సంబంధించి హనుమాన్ ఆలయాలను భక్తులు ముస్తాబు చేశారు. మన్నెవారి జలాల్‌పూర్ గ్రామశివారులోని పంట పొలాల్లోని హనుమాన్ ఆలయం వద్ద శనివారం గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభిషేకాలు, అర్చనలు వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం ఆలయం వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

రామాలయంలో ఉత్సవాలకు ఏర్పాట్లు

మెదక్ మున్సిపాలిటీ: ఆంజనేయస్వామి జయంతి ఉత్సవాన్ని ఆదివారం మెదక్ పట్టణంలోని కోదండ రామాలయం ఆవరణలో నిర్వహించనున్నారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు ఘనంగా చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ బండ నరేందర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 5.30 నుంచి స్వామి వారికి చందనపు పూజ, పాదుకాపూజ, అష్టోత్తర శతనామార్చన, ఒక పర్యాయం చాలీసా పారాయణము, భజన కీర్తనలు, తీర్థప్రసాద గోష్ఠి తదితర కార్యక్రమాలు జరుగనున్నాయి. భక్తుల అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు.

నేడు హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

నర్సాపూర్: నర్సాపూర్‌లోని హనుమాన్ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేయనున్నట్లు ఆలయ అర్చకుడు గౌడిచర్ల హరిప్రసాద్‌శర్మ తెలిపారు. ఉదయం 6 నుంచి పూజలు ప్రారంభమవుతాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

నేడు నల్లపోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ



ఎల్లాపూర్‌లో నిర్మించిన నల్లపోచమ్మ ఆలయం

నర్సాపూర్ రూరల్: మండలంలోని ఎల్లాపూర్‌లో నూతనంగా నిర్మించిన నల్ల పోచమ్మ ఆలయంలో ఆదివారం విగ్రహ ప్రతిష్ఠ ఉంటుందని సర్పంచ్ పద్మా ఆంజనేయులు, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం గణపతి పూజ, యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ ఉంటుంది. ప్రతిష్ఠ కార్యక్రమానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. మధ్యాహ్నం అన్నదానం సాయంత్రం ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.


గోమాతకు ప్రత్యేక పూజలు



గోమాతకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

చిలప్‌చెడ్(నర్సాపూర్): టీటీడీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని గౌతాపూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు. టీటీడీ జిల్లా ఉపన్యాసకులు రాంరెడ్డి, లక్ష్మీనారాయణ శర్మల ఆధ్వర్యంలో సర్పంచ్ స్వరూపా విఠల్ దంపతులు, గ్రామస్తులు గోమాతకు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం గణపతిపూజ, నవగ్రహ పూజ, హనుమాన్ మూల విరాట్ సింధూరం పలు రకాల పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా ఉపన్యాసకులు రాంరెడ్డి, లక్ష్మీనారాయణ శర్మలను గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న నాయకులు

నర్సాపూర్: పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన పలువురు విద్యార్థులను మాజీ వార్డు మెంబరు షేక్ హుస్సేన్‌తో పలువురు నాయకులు శనివారం సన్మానించి అభినందించారు. పట్టణానికి చెందిన మాస్, అలీ, నితీశ్, యూసుఫ్, ఇంతియాజ్ తదితరులను పదో తరగతిలో 10 జీపీఏ సాధించగా వారిని షేక్ హుస్సేన్ ఆధ్వర్యంలో నాయకులు జ్ఞానేశ్వర్, రమేశ్, సుభాశ్‌గౌడ్ తదితరులు సన్మానించారు.

నివాళి



లక్ష్మక్క చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని పైతర గ్రామానికి చెందిన దేవగత సామన్నగారి లక్ష్మక్క ద్వితీయ వర్ధంతి మండల కేంద్రం చిలప్‌చెడ్ గ్రామంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్, గ్రామ అధ్యక్షులు నర్సింలు, గోవర్దన్‌రెడ్డి, భగవంత్‌రెడ్డి, రాఘవులు, మల్లేశం, ప్రభాకర్ పాల్గొన్నారు.

శెట్టికుంట అలుగుపై బ్రిడ్జి నిర్మించరూ..



కుంటలో నిలబడి సమస్యలు తెలియజేస్తున్న కాలనీవాసులు(ఫైల్)

కౌల్దారం(నర్సాపూర్): వర్షాకాలం మొదలైందంటే భారీ వర్షాలతో మండల కేంద్రం కౌల్దారంలోని శెట్టికుంటలోకి భారీగా వరదనీరు చేరడం, అలుగు పారడం, కుంట అలుగు ఎడమ వైపు ఉన్న ఎస్సీ కాలనీ, ఇటు గ్రామస్తులు రాకపోకలు సాగించాలన్న మోకాల్లోతు నీరును దాటుకుంటూ వెళ్లాల్సిందే. రాకపోకలు సాగించాలన్న ఇదొక్కటే మార్గం కావడంతో జనం ఇబ్బందులు తప్పడం లేదు. కాలనీవాసులు చిన్నపాటి పని ఉన్న అలుగుదాటి గ్రామంలోకి రావాల్సిందే. దీంతో వృద్ధులు, చిన్నపిల్లలు మరీ ఇబ్బందులు పడుతూ వస్తున్నారు. రాత్రి వేళల్లో మోకాళ్ల వరకు నీటి గుండా రాకపోకలు సాగించడం, విష పురుగుల బారినపడి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలుమార్లు కాలనీకి వచ్చిన ప్రజాప్రతినిధులు, అధికారులకు కాలనీవాసులు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని వినతి పత్రాలు అందించామన్నారు. ఐనా ఇప్పటికీ ఆ దిశగా చర్యలు తీసుకోలేదని వాపోతున్నారు. దీనికి తోడు గ్రామంలో నుంచి ఎస్సీ కాలనీకి వెళ్లే మెటల్ రోడ్డు పూర్తిగా దెబ్బతిని గుంతల మయంగా మారింది. ఈ పరిస్థితుల్లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఈ విషయంలో చొరవ తీసుకొని అలుగుపై బ్రిడ్జి నిర్మాణంతో పాటు గ్రామానికి కాలనీకి మధ్య సీసీ రోడ్డు వేసి శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

దాతల సహకారం వెలకట్టలేనిది

శివ్వంపేట(నర్సాపూర్): ఆలయ అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం వెలకట్టలేనిదని ఈఓ శశిధర్‌గుప్తా అన్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన సికింద్లాపూర్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయం వద్ద శనివారం దాత శోభరాణి బాలకృష్ణరావు దంపతులు నూతన సత్రం నిర్మాణానికి ముందుకు వచ్చారు. శనివారం నిర్మాణ పనులను ఈఓ శశిధర్, సర్పంచ్ సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ధనుంజయ్‌శర్మ, జూనియర్ అసిస్టెంట్ నరసింహారెడ్డి, అర్చకులు విద్యాకర్‌చారి తదితరులు ఉన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం

అల్లాదుర్గం(మెదక్): రైతుల సంక్షేమమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యమని టెలికం అడ్వైజరీ కమిటీ జిల్లా సభ్యుడు కాశీనాథ్ అన్నారు. శనివారం గడిపెద్దాపూర్, కాయిదంపల్లి గ్రామంలో ఐకేపీ కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ నాగరాజు, ఎంపీటీసీ దశరథ్, బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్లేగడ్డ నర్సింలు, దుర్గారెడ్డి, ఐకేపీ సీసీలు అబేద్, బాబూరావు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు కృషి



మోటారు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా

శివ్వంపేట(నర్సాపూర్): గిరిజన తండాల్లో నీటి ఎద్దడి నివారణకు తనవంతు కృషి చేస్తానని జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా అన్నారు. మండలంలోని రెడ్యా తండాలో నెలకొన్న నీటి సమస్య జెడ్పీటీసీ దృష్టికి తండావాసులు తీసుకెళ్లడంతో రూ.30 వేల విలువ చేసే సింగిల్ ఫేజ్ మోటారు శనివారం అందజేసి ప్రారంభించారు. అనంతరం వెంక్యా తండాల్లో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న రామ్‌సింగ్, నునావత్ దేవన్‌లకు రూ. 5 వేల నగదు అందజేశారు. శివ్వంపేటకు చెందిన పెద్దకొల్లా బాబు మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో ఆయ గ్రామాల సర్పంచ్‌లు, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

ఉపయోగంగా వేసవి శిక్షణ శిబిరాలు



రంగంపేట శిక్షణ శిబిరంలో ఎంపీపీ మంజుల, విద్యార్థులు

కౌల్దారం(నర్సాపూర్): వేసవి కాలంలో విద్యార్థులు తమ సమయాన్ని వృథా చేయకుండా మండలంలోని ఆయా పాఠశాలలో ఏర్పాటు చేసిన వేసవి ఉచిత శిక్షణ శిబిరాలు ఉపయోగకరంగా మారాయి. ఈ శిక్షణ శిబిరాల్లో విద్యార్థులకు క్రీడలు ఇతర అంశాల్లో శిక్షణ ఇస్తూ వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టారు. శనివారం ఆయా శిక్షణ శిబిరాలను మండల ప్రజాప్రతినిధులు, అధికారులు సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులతో మాట్లాడి వారు మరింత నైపుణ్యం సాధించాలని సూచించారు. రంగంపేట ఉన్నత పాఠశాలలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కబడ్డీ శిక్షణ శిబిరాన్ని ఎంపీపీ మంజుల, సర్పంచ్ సుజాత సందర్శించారు. ఉత్తమ్ శెట్టిపల్లి ఉన్నత పాఠశాలలో అగస్త్య అంతర్జాతీయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న శిక్షణ శిబిరాన్ని మండల విద్యాధికారి నీలకంఠం సందర్శించారు. ఇక్కడ క్రాఫ్ట్‌లో భాగంగా విద్యార్థులు మూడు రోజులుగా పేపర్స్‌తో వివిధ ఆకృతులను తయారు చేయడంపై నీలకంఠ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీకాంత్, అనూష, దిగంబర్, రాజాగౌడ్, పీడీ శ్రీధర్‌రెడ్డి, పీఈటీ కిరణ్, కరాటే మాస్టర్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం



అప్పాజీపల్లి గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ జార్జ్

అల్లాదుర్గం(మెదక్): శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా గ్రామాల్లో కమ్యూనిటీ కనెక్టవిటి ప్రోగ్రామ్ చేపడుతున్నట్లు అల్లాదుర్గం సీఐ జార్జ్ అన్నారు. శనివారం అల్లాదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని అప్పాజీపల్లి గ్రామంలో జిల్లా ఎస్పీ రోహిణీ ప్రియదర్శిణి ఆదేశాల మేరకు కమ్యూనిటీ కనెక్టవిటి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ జార్జ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... గ్రామాల్లో సంఘవిద్రోహ శక్తులు, నాన్‌బెలెబుల్ వారెంట్ ఉన్న నేరస్తులను ఈ కార్యక్రమం ద్వారా పట్టుకుంటామన్నారు. దొంగ వాహనాలు, ఏలాంటి ఆధారాలు లేకుండా ఏవైన వాహనాలు ఉంటే, రిజిస్ట్రేషన్ లేని వాహనాలు పట్టుకొని సీజ్ చేస్తామన్నారు. గ్రామంలో 22 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలు సీజ్ చేసినట్లు చెప్పారు. గ్రామంలో 15 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు గ్రామస్తులు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. సీసీ కెమెరాలతో నేరస్తులను సులువుగా గుర్తించి పట్టుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి



మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి

అల్లాదుర్గం(మెదక్): కార్యకర్తలు, నాయకులు ఆత్మీయులుగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి చెప్పారు. అల్లాదుర్గం మండలంలో ఈ నెల 23న పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్న సందర్భంగా గ్రామాల్లో పార్టీ కార్యకర్తల్లో సమావేశం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం గడిపెద్దాపూర్ గ్రామ కార్యాకర్తలతో ఆత్మీయ సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలతోనే పార్టీ అభివృద్ధి సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో టెలికం అడ్వైజరీ కమిటీ జిల్లా సభ్యుడు కాశీనాథ్, మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు, నాయకులు చెన్నకృష్ణగౌడ్, రమేశ్, దుర్గారెడ్డి, సుధాకర్, దశరథ్, రామాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నర్సాపూర్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

నర్సాపూర్: ఏబీవీపీ నాయకులపై దాడిని నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసినట్లు ఏబీవీపీ నర్సాపూర్ సంయుక్త కార్యదర్శి అక్షయ్‌గౌడ్ అన్నారు. శనివారం స్థానిక చౌరస్తాలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించిన వారిని అరెస్టు చేయడం వారిపై దాడులు చేయడం ప్రభుత్వ చర్యగా మారిందని ఆరోపించారు. ప్రైవేట్ యూనివర్శిటీలకు అనుమతులు ఇవ్వడం, కాలేజీలు లేకపోయినా విద్యార్థులను చేర్చుకొని వారి జీవితాలతో ఆడుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తప్పిదాలను ప్రశ్నిస్తూ ఇటీవల ఐఆర్ బోర్డు ఎదుట ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ నిరసన చేపడితే ఆమెను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి ఆమెను చిత్రహింసలకు గురిచేశారన్నారు. ప్రశ్నించే గొంతులను నొక్కేసేందుకు ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని విమర్శించారు. కార్యక్రమంలో అక్షయ్‌గౌడ్‌తో పాటు సంఘం నాయకులు కార్తిక్, రంజిత్, అజయ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల సంబరాలు



మెదక్‌జోన్: జిల్లా కార్యాలయం ఎదుట నేతల సంబురాలు



రామాయంపేట(మెదక్): నార్సింగిలో ..



తూప్రాన్‌లో ..

మెదక్‌జోన్: కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మెజార్టీ సాధించిన నేపథ్యంలో మెదక్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు శనివారం సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలో టపాసులు పేల్చుతూ, బైక్‌ర్యాలీలను నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ నేతలు మ్యాడం బాలకృష్ణ, మామిళ్ల ఆంజనేయులు వేర్వేరుగా ఈ కార్యక్రమాలు నిర్వహించారు. నాయకులు తదితరులు ఉన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): పేట మండల కేంద్రంలో నిర్వహించిన సంబురాల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మధు, నాయకులు తదితరులున్నారు.

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలో నిర్వహించిన సంబురాల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఆయా గ్రామాల కార్యకర్తలు ఉన్నారు.

రేగోడ్(మెదక్): మండల కేంద్రంలో నిర్వహించిన సంబురాల్లో పీసీసీ సభ్యుడు మున్నూరు కిషన్, జెడ్పీటీసీ యాదగిరి, పార్టీ అధ్యక్షుడు ఎస్.దిగంబర్ రావు, ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, కోఆప్షన్ సభ్యుడు చోటుమియా, పీఏసీఎస్ డైరెక్టర్ నాగేందర్‌రావు కులకర్ణి, శంకరప్ప, నాయకులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రంలో నిర్వహించిన సంబురాల్లో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రంలో నిర్వహించిన సంబురాల్లో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

రామాయంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలో నిర్వహించిన సంబరాల్లో మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి వినోద్, పట్టణాధ్యక్షుడు రవీందర్, పార్టీ కోఆర్డినేటర్ శ్రీధర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి, శివునూర్ గ్రామాధ్యక్షుడు పాషా, శంకర్‌నాయక్, గోపాల్, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో నిర్వహించిన సంబరాల్లో పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రామచందర్‌గౌడ్, మండలాధ్యక్షుడు శ్యాంరెడ్డి, పట్టణాధ్యక్షుడు యాదగిరి, మున్సిపల్ కౌన్సిలర్ అనిల్‌కుమార్, ఎంపీటీసీ నాగులు, పార్టీ జిల్లా కార్యదర్శి విప్లవ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రంలో నిర్వహించిన సంబరాల్లో కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రంలో నిర్వహించిన సంబరాల్లో కాంగ్రెస్ నాయకులు న్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో నిర్వహించిన సంబరాల్లో పీసీసీ సభ్యుడు మ్యాడం బాలకృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

పాపన్నపేట(మెదక్): మండల కేంద్రంలో నిర్వహించిన సంబరాల్లో జిల్లా కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి శ్రీకాంతప్ప, నాయకులు ఉన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని దొంతి గ్రామంలో నిర్వహించిన సంబరాల్లో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

కౌల్దారం(నర్సాపూర్): మండలంలో నిర్వహించిన సంబరాల్లో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.